సోమవారం, తెలంగాణ
12 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వ్యక్తి గల్లంతు.. కేసు నమోదు



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 11 (నినాదం):** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మంద నరేష్ (35) కనబడడం లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ఐ జి. మహేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే నేరెల్ల గ్రామానిరి గ్రామానికి చెందిన మంద శంకరమ్మ సత్తన్న ల కొడుకు మంద నరేష్ (35) అను అతడు నేరెళ్లలో వేరుగా తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. శనివారం రోజున మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కిరాణా షాపుకు వెళ్తున్నాను అని తన భార్యతో చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడని అలా వెళ్ళిన తను ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ కనబడలేదని ఆదివారం యువకుడి తల్లి మంద శంకరమ్మ ధర్మపురి పోలీస్ స్టేషన్లో తన కొడుకు ఆచూకీ తెలియలేదంటూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. జరుగుతుంది.

## వీరారెడ్డి కుటుంబానికి పరామర్శ



**కోదాడ, జనవరి 11 (నినాదం):** త్రిపురారం గ్రామానికి చెందిన దీ=ూ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టిముక్కల వీరారెడ్డి ఇటీవల మృతి చెందగా ఆదివారం అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఆయన నివాసాన్ని సందర్శించారు. వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ కోసం వీరారెడ్డి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులు ఉన్నారు.

## ధనుర్మాస వేడుకలు



**మిర్యాలగూడ జనవరి 11 (నినాదం):** మిర్యాలగూడ మండలంలోని అనంతపురం గ్రామంలో శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో 27వ రోజున జనవరి 11 తేదీలో గోదాదేవి శ్రీకృష్ణుడిని ఆహ్వానిస్తూ పాడే కూడార్తై వెల్లుమ్ అనే తిరుప్పావై పాశురానికి సంబంధించిన పూజలు జరిగాయికార్యక్రమంలో ఆలయ పూజారి అవంతిపురం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచులకు సత్కారం



**నూతనకల్,జనవరి 11 (నినాదం):** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లను మండల విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సత్కరించారు.నూతనకల్, పెదనేమిల సర్పంచ్ మల్లికార్జున్,లావణ్య మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,సన్మానించారు.నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఇరువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏలేటి నారాయణరెడ్డి, కృష్ణయ్య,హిమామలి,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు విస్తరింపచేస్తాం



**నూతనకల్, జనవరి 11నినాదం :** లైన్స్ క్లబ్ సేవలు మరింతగా విస్తరింప చేస్తామని ఆ సంఘం అధ్యక్షుడు బందు కిష్టయ్య అన్నారు.పెండెం చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆదివారం మండల కేంద్రంలో నూతనకల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.పారిశుధ్య పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలికాలంలో కార్మికులు చలి నుంచి రక్షణ పొందేందుకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్,లావణ్య మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ సరిత సుధీర్ రెడ్డి, సూర్యాపేట క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్,డిసి రామ్మూర్తి, ఫణి కుమార్,క్లబ్ సభ్యులు సుధీర్ రెడ్డి,రవీందర్,రామకృష్ణ,నాగులు మీరా,వెంకట్ రెడ్డి,వీరన్న,యాకుబ్ అలి,మల్లయ్య, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గు భారతీయ సంస్కృతిలో ఒక భాగం



**ధర్మపురి ప్రతినిది,, జనవరి 11 (నినాదం):** ముగ్గు భారతీయ సంస్కృతిలో ఒక భాగమని కేవలం అలంకారంకు మాత్రమే కాకుండా లక్ష్మీదేవిని ఆహ్వానించడం ఇందులో ఆంతర్యమని ప్రభుత్వ వైద్యురాలు మామిడి స్వాతి అన్నారు. ధర్మపురి పట్టణంలోని న్యూ టీటీడీ లో ఆదివారం విశ్వహిందూ పరిషత్ మాతృమండలి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మామిడి స్వాతి మాట్లాడుతూ ముగ్గు తో పక్షులు, కీటకాలకు ఆహారం అందించడం జరుగుతుందని, వంగి ముగ్గు వేయడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలతో పాటుగా ఆధ్యాత్మిక అనుసంధానం కలుగుతుందని చెప్పారు. మానవసేవయే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సనాతన హైందవ ధర్మం యొక్క విశిష్టతను తెలుసుకొని సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని సూచించారు. మకర సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ముఖ్య వ్యక్తగా పాల్గొన్న సామాజిక సమరసత ప్రాంత టోలీ సభ్యులు అల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మన పండుగలను ఆచార వ్యవహారాలను పాటిస్తూ హిందూ ధర్మ రక్షణ కొరకు ప్రతి మహిళ, ప్రతి అమ్మాయి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 48 మంది మహిళలు పాల్గొని అందమైన , భావాత్మకమైన ముగ్గులను వేసారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు భోగ శివప్రసాద్ , స్తంభంకాడి మమత, అడ్వకేట్ భావన పాల్గొని ముగ్గులను పరిశీలించి నలుగురిని విజేతలుగా ప్రకటించినారు . ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలు మాట్లాడుతూ ప్రతి హిందూ అమ్మాయి బొట్టు గాజులు పట్టీలు విధిగా ధరించాలని తెలిపినారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న మాతృమండలి మండల సంయోజక సంగి మంజుల జయప్రద , 11వ వార్డ్ కౌన్సిలర్ జక్కు పద్మ ,ఎలగందుల బుచ్చన్న, వెలగందుల రవి, ఆసం సురేష్ నలుమాస్ శంకరయ్య చీపిరిశెట్టి దేవేందర్ చిర రత్నాకర్ బెత్తెపు నరసయ్య గంధం రమేష్ వెలవెందుల ప్రవీణ్ వెలగందుల సంధ్య అక్కినపల్లి జయ కాసెట్టి హరీష్ బొమ్మ కంటి మల్లేశం కోరుట్ల నరేందర్ కాశెట్టి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలి



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 11 (నినాదం):** ప్రజా సంక్షేమంతో పాటు రాజ్యాధికార దిశగా మాదిగలకు ముందుకు సాగాలని నూతనంగా పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్లు నాయకులు అన్నారు. ధర్మపురి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెందోలి శ్రీనివాస్ అధ్యక్షతన ధర్మపురి , బుగ్గారం మండలంలో గెలిచిన మాదిగ సామాజికవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 42 మంది మాదిగ సోదరి సోదరీమణులు సర్పంచులు,ఉపసర్పంచ్లు మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ రాష్ట్ర కార్యదర్శి పరపెల్లి రాజమల్లయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబెడ్కర్ సిద్ధాంతాలను అనుసరించి మాదిగలు నాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ముందున్నారని ప్రజలసౌకర్యార్థం అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసమే పాటుపడాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి సమస్యలను సంక్షేమం శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిళ్ళ రవికుమార్ , బొల్లారం పోచయ్య, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ చిర్ర లక్ష్మణ్ , బుగ్గారం మండల అధ్యక్షులు నక్క రాజేందర్ ధర్మపురి పట్టణ అధ్యక్షులు పులి ప్రేమిత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం



**మల్హర్, జనవరి11 (నినాదం):** జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రోహిణి, ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని నియోజకవర్గ పరిధిలోని మలహార్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి రణదేవ్, సర్పంచ్ గా ఏకగ్రీవంగా (యూననిమస్) గా ఎన్నికైనందున, ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువతో సత్కరించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపలి వెంకటేష్ , పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, మరియు మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్,మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,టౌన్ అధ్యక్షులు పెంటరీ రాజు,తో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టకూటి కోసం వెళ్తూ.. మార్గమధ్యలోనే అనంతలోకాలకు....

- 15 మంది మహిళా కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న కంకర ట్రాక్టర్
- అక్కడికక్కడే మహిళ మృతి మరో 14 మందికి తీవ్ర గాయాలు
- సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివారులోని కోమండ్లపల్లి వద్ద ప్రమాదం



**సుల్తానాబాద్, జనవరి 11(నినాదం):** పొట్టగూటి కోసం నాలుగు రోజులు పొలం పనుల కు వెళ్లి, కూడబెట్టిన డబ్బులతో సంక్రాంతి పండగ పూట.. ఇంట్లోని పిల్లాపాపలతో సంతోషంగా గ డుపుదా మనుకున్న వేళ.. మృత్యువు ట్రాక్టర్ రూ పంలో వచ్చి ఓ మహిళను బలి తీసుకున్న విషాద కర సంఘటన సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివారులోని కోమండ్లపల్లికి వెళ్లే రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సుల్తానాబాద్ ఎస్ఐ, మృతురాలి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం,.. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వ డ్యాపూర్ గ్రామానికి చెందిన 15 మంది మహిళా కూలీలు వరి నాట్ల కోసం మానకొండూరు మండ లం ఊటూరు గ్రామానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివా రులోని కోమండ్లపల్లికి వెళ్లే మట్టి రోడ్డుపై వెళ్తుం డగా, కంకర లోడుతో వస్తున్న ట్రాక్టర్ ట్రాక్టర్ మ హిళా కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను ఢీ కొట్టిం ది. ఆటో ముందు భాగంలో కూర్చున్న గీకురు శారదకు ట్రాక్టర్ ఇంజన్ తగలడంతో ఆటోలోంచి కింద పడి, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, మిగతా 14 మంది మ హిళా కూలీలకు తీవ్ర గాయాలు కావడంతో స్థాని కులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. సమాచారం అందుకున్న సుల్తానాబాద్ ఎస్ఐ పి. చంద్రకుమార్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని, ప్రమాదం జరిగిన తీరును పరి శీలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ద ర్యాప్తు చేపట్టి నట్లు ఎస్ఐ తెలిపారు.

## రుద్రారం గ్రామంలో పలు కుటుంబాలకు పరామర్శ





**మల్హర్, జనవరి 11 (నినాదం):** మల్హర్ మండలం రుద్రారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొండ రాజయ్య,బడితల వెంకటస్వామి, కొండ వంశీ నాన్నమ్మ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, రావిశెట్టి రాధమ్మ, రేగటి మణెమ్మ, పగడాల రాజవ్వలు ఇటీవల మరణించగ, కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, అధైర్య పడద్దు పార్టీ అండగ ఉంటుంది అన్నారు అతని వెంట మండల అధ్యక్షులు రాఘవ రెడ్డి,కోట రవి,నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇ ఇందిర తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలోని బిసి సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వడ్డెర సగం జిల్లా అధ్యక్షులు దారంగి మంజుల, శివరాత్రి రమేష్, మిర్యాల మల్లయ్య, వడ్డెర సగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
12 జనవరి
2026

# ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్
# హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు

**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నాగేష్**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు అని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ - జెట్టి ఎలిజిబెత్ దంపతుల 39 వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పి నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, ఖానా పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, గిరిజన సంఘాల నాయకులతో కలిసి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్- జెట్టి ఎలిజిబెత్, కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడెం నాగేష్ మాట్లాడుతూ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఆదివాసీల ఆత్మబంధువులు అని, మార్లవాయి ఎంతో చారిత్రాత్మక ప్రాంతమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ ప్రాంతం వారు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించాలని, గిరిజనుల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు ఈ ప్రాంతంలో తిరిగి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక నివేదిక తయారుచేసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు స్వాతంత్రం రాకముందే ఈ ప్రాంతంలో పర్యటించి గిరిజనులతో మమేకమై ఆదివాసీల చైతన్యం కోసం కృషి చేశారని, హైమన్ మానవ పరిణామ పర్యావరణవేత్త, గొప్ప శాస్త్రవేత్త అని తెలిపారు. ఈ ప్రాంత సమస్యలను గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేశారని, వీరి స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఆదివాసీలు విద్య, ఉద్యోగ రంగాలలో రాణించి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతుల పేరిట స్మృతి వనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లా ఎస్పి నితిక పంత్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలకు ఎంతో మేలు చేసిన మహనీయులు హైమన్ డార్ఫ్ దంపతులు అన్నారు. మార్లవాయి అనేది ఒక ప్రాంతం మాత్రమే కాదని, ఇది ఒక పవిత్ర స్థలమని, ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని ముందు తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి కోసం హైమన్ డార్ఫ్ దంపతులు కృషి చేశారన్నారు. ఆదివాసి ప్రజలకు అన్ని వేళలా జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ఏమైనా సమస్య ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు మాట్లాడుతూ రాయి సెంటర్ల ఏర్పాటు, గిరిజనులలో పట్టేళ్ల వ్యవస్థ బలోపేతం చేయడంలో కృషి చేశారని, మార్లవాయి ప్రాంత అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్లు విశ్వనాథ్, ఇరుకుల్ల మంగ, డి సి సి అధ్యక్షురాలు సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మార్లవాయి సర్పంచ్ కనక ప్రభావతి, రాజ్ గోండ్ సేవా సమితి ప్రతినిధి సిడాం అర్జు, రాయి సెంటర్ జిల్లా మేడి కుర్సింగ మోతిరామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ జోన్లో విలీనం వద్దు



**మహేశ్వరం జనవరి 10 ( నినాదం) :** శంషాబాద్ జోన్లో మీర్ పేట్ -బడంగ్ పేట్ కార్పొరేషన్ల విలీనాన్ని వెంటనే నిలిపివేయాలని బీజేపీ మీర్ పేట్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ మీర్ పేట్ కమిటీ సమావేశం అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పొరేషన్లను శంషాబాద్ జోన్లో కలపాలన్న ప్రభుత్వ నిర్ణయం పై బీజేపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. గతంలో పాత బస్తీలో అశాంతి, మతకల్లోలాల కారణంగా తమ ఆస్తులు అమ్ముకుని ప్రశాంత జీవనం కోసం మీర్ పేట్, బడంగ్ పేట్ ప్రాంతాలకు వలస వచ్చిన హిందువుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కార్పొరేషన్లను ఆరు డివిజన్లుగా విభజించి, బడం గ్ పేట్ సర్కిల్ మార్చి శంషాబాద్ జోన్లో కలపడం, త ద్వారా శంషాబాద్ జోన్ను తిరిగి హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనను తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధుల తీరుపై వారు విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధర్నాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంటే, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వైఖరి మాత్రం విస్మయానికి గురి చేస్తోందన్నారు. అసెంబ్లీలో ఈ కీలకమైన ప్రజా సమస్యపై చర్చించకుండా సభను బాయ్ కాట్ చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను గాలికొదిలేశారని మండి పడ్డారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు ధ్యాసనం తిరుపతిరెడ్డి, ఇందిరావత్ రవి నాయక్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలమానులు సంస్కృతీ సాంప్రదాయాలకు నిఘంటువులు

**జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్**



**జవహర్ నగర్, జనవరి 11 (నినాదం):** కాలమాను (క్యాలెండర్)లు, సంస్కృతి సంప్రదాయాలకు నిఘంటువులని, సమస్త రాశులు, తిధులు, జన్మ నక్షత్రాలకు అవి ఆయు పట్టులని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. జవహర్ నగర్ మడేలఅయ్య రజక సంఘం అధ్యక్షుడు శనిగరం నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాలమాని ఆవిష్కరణకు బృహత్ నగర పరిధిలోని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరై 2026 నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కాలమానిలో తిధులు నక్షత్రాలు పండుగలు రాశులు, తేదీలు వార ఫలాలు తదితరాలు నిక్షిప్తమై ఉంటాయని, ఇవి మన భారతీయ సాంస్కృతి సంప్రదాయాలకు వేదికలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, జవహర్ నగర్ బీసీ జేఏసీ సంఘాల అధ్యక్షుడు మారోజు సోమాచారి, నాయకులు దేవేందర్, రాజు యాదవ్, అజయ్ కుమార్, ఓరుగంటి భాస్కర్, రాములు, రమేష్, బాలరాజు, సాగర్, సత్తయ్య, భాస్కర్ ,నరసయ్య, శ్రీనివాస్, కనకరాజు, రాములు, పవన్, కుమార్, అంజయ్య, వెంకటయ్య ,రాజయ్య, యాదగిరి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం 20వ వార్షిక మహెూత్సవంలో పాల్గొన్న దమ్మని శ్రావణ్ కుమార్





**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం. జీడిమెట్ల మహిళ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం 20వ వార్షిక మహెూత్సవంలో భాగంగా అధ్యక్షురాలు చిలుకూరి సత్యవతి ముగ్గులపోటీలు, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, పంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. రంగారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక ఎఫ్ డి ఓ పూర్ణిమ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిలో ప్రథమం స్థానంలో నిలిచిన కే రమ్య, ద్వితీయ ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్న ఎస్ లత, తృతీయ బహుమతిని పొందిన సి వనజ కు బహుమతులను అందజేశారు. లెమన్ అండ్ స్పూన్. మొదటి బహుమతి ఎస్ లలిత, రెండో బహుమతి కే సత్యమ్మ, మూడో బహుమతి ఏం కవిత, మ్యూజికల్ చైర్ ప్రథమ బహుమతి కే రమ్య, రెండో బహుమతి కే సంగీత, మూడో బహుమతి ఎస్ లలిత విజేతలగా నిలవడంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎఫ్ సి ఎస్ మహిళా మత్స్య పరిశ్రమిక సహకార సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. వనపర్తి పట్టణంలోని 7వ వార్డు నుండి సింగనమోని వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం 200 మంది మహిళలు, యువకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజలు వాస్తవాలు గ్రహించి బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని, మరోసారి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# 13న రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**అల్వాల్, జనవరి11 (నినాదం) :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని బొల్లారం జనప్రియ అపార్ట్మెంట్ వద్ద చేపట్టనున్న రైల్వే అండర్ బ్రిడ్జి వైడనింగ్ పనులకు జనవరి13న రైల్వే అండర్ బ్రిడ్జి వైడనింగ్ పనులకు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ శంకుస్థాపన చేరినట్లు బిజెపి సీనియర్ నాయకుడు చింతల మాణిక్ రెడ్డి తెలిపారు. కావున బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం రైల్వే అండర్ జనసేన విజయవంతం చేయాలని కోరారు

**ధర్మారం సమ్మక్క సారలమ్మ జాతర**

# కమిటీ చైర్మన్‌గా నార ప్రేమ్ సాగర్



**ధర్మారం జనవరి 10 (నినాదం) :** మండల కేంద్రంలో కుల సంఘాల నాయకులు ఈరోజు సమ్మక్క గద్దెల వద్ద సమావేశమై సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా 12వ వార్డు సభ్యులు, మున్నూరు కాపు సంఘానికి చెందిన నార ప్రేమ్ సాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ కి గౌరవ అధ్యక్షునిగా ధ్యాగేటి ఉదయ్ యాదవ్ ను, వైస్ చైర్మన్ గా కల్వల రవి, కోశాధికారి గా తుమ్మల తిరుపతిని ప్రకటించారు. గత కమిటీ చైర్మన్ మేడవేని తిరుపతి, కోశాధికారి ఓరేం చిరంజీవి సమ్మక్క సారలమ్మ లకు సంబంధించిన బాధ్యతలు నూతన కమిటీ కి అందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు, మా ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

**నూతన సర్పంచ్‌నీ సత్కరించిన జాతీయ యూత్**

# కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రోహిణి,



**మల్హర్, జనవరి11 (నినాదం):** జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రోహిణి, ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని నియోజకవర్గ పరిధిలోని మలహర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి రణదేవ్, సర్పంచ్ గా ఏకగ్రీవంగా (యూనానిమస్) గా ఎన్నికైనందున, ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువతో సత్కరించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపలి వెంకటేష్ , పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, మరియు మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్,మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,టౌన్ అధ్యక్షులు పెంటరీ రాజు,తో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాచ ఉత్సవాలు



**అల్వాల్, జనవరి 11 (నినాదం) :** శ్రీబాలాజీ వెంకటేశ్వర ఆలయం టెంపుల్ అల్వాల్ లో ధనుర్మాసం కూడారై ఉత్సవం సందర్భంగా గోదాదేవికి ఇష్టమైన 108 గిన్నెల చక్కెర పొంగలిని నివేదించారు. ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న గుండాల సీఐకి ఘనంగా సన్మానం



**గుండాల, జనవరి 11 (నినాదం):** మండలకేంద్రంలో ఆదివారం గుండాల మండల విలేకరుల ఆధ్వర్యంలో గుండాల పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రెండు సంవత్సరాల 8 నెలల 11 రోజులు విధులు నిర్వర్తించి బదిలీ పై మహబూబాబాద్ జిల్లా గార్ల బయ్యారం సర్కిల్ కి వెళ్తున్న లోడిగ రవీందర్ కీ గుండాల విలేకరులు, గ్రామస్థులు,గుండాల సర్పంచ్, ప్రముఖ వ్యాపారస్థులు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు,పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ప్రముఖ వ్యాపారవేత్తలు మానాల వెంకటేశ్వర్లు, తిరుక్కోవల్లూరి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డ వీరన్న, పాత్రికేయులు మాట్లాడుతూ సీఐ రవీందర్ తన విధుల పట్ల చూపిన చొరవను, సేవలను కొనియాడారు. సీఐ మండలంలో ఎక్కువ కాలం తన విధులను నిర్వర్తించి అందరి మన్నలను అందుకున్నారు. ఆయన విధి నిర్వహణలో వచ్చిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగి ఆయన తీసుకున్న చర్యలతో ప్రజల ప్రశంసలు అందుకున్నారు. 2023 వర్షాకాలం అధిక వర్షాలతో వచ్చిన వరదలలో పలు గ్రామాలు మునిగిపోయిన క్రమంలో ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఆయన అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. మండలంలో పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతూ, నిత్యం మండల ప్రజలకు ఆయన అందుబాటులో ఉండేవారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అయినప్పటికీ ఇటువంటి సీఐ బదిలీపై వెళ్లడం బాధగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యాసారపు తిరుపతి, గడ్డం నారాయణ, మాచర్ల రంజిత్, తవిడిశెట్టి నాగరాజు, వెలిశాల నరేష్, చేబోతు రంజిత్ కుమార్, ఎట్టి సుందర్, తవిడిశెట్టి రాంబాబు, యాకూబ్, పాపచారి, మాచర్ల వంశి, దడిగల శ్రీను, బత్తిని వినయ్, ఉకే రామకృష్ణ, షారోజ్, పవన్, బత్తిని సారంగపాణి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి11 (నినాదం) :** నాచారం రెడ్డి సంఘం అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నాచారం రెడ్డి సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాగిరి మోహన్ రెడ్డి, ఇమ్మడి రామచంద్రారెడ్డి, బెక్కరి రవీందర్ రెడ్డి, పోగుల వెంకటరమణారెడ్డి, కీసర రాఘవేందర్ రెడ్డి, అనుముల విజయలతారెడ్డి, ఎం పాల అనిత రెడ్డి, వరలక్ష్మి, గుంటుక కృష్ణారెడ్డి, మామిడాల రాజిరెడ్డి, ఎర్రము హనుమంత్ రెడ్డి, నడప శంకర్ రెడ్డి, రామ్ రెడ్డి, గజ్జల నవీన్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, చెంచారం కృష్ణారెడ్డి, ఎత్తేటి వెంకటరెడ్డి, కంచర్ల మధుసూదన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, విరూపాక్ష నవీన్ రెడ్డి, నమిలికొండ సునీల్ రెడ్డి, సందీప్ రెడ్డి, బాల్ రెడ్డి, నిర్మల రెడ్డి, సరస్వతి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీ ఇండస్ట్రీకి వెళ్లే రహదారిని పున ప్రారంభించేలా చర్యలు తీసుకుంటా

**మంత్రి శ్రీధర్ బాబు సిపిల సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి**

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**







**కుత్బుల్లాపూర్, జనవరి 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలో పాత గాజులరామారం డివిజన్ లోని కైసర్ నగర్ కు ఆనుకుని ఉన్న ఎలిప్ ఇండస్ట్రీస్ కి వెళ్లే రహదారిని పోలీస్ వారు మూసివేయడంతో ఆదివారం స్థానిక నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ రహదారి సుమారు 20 సంవత్సరాల నుండి ఉన్నదని ఈ రహదారి ద్వారా కైసర్ నగర్, దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, మహదేవపురం, గాజులరామారం, బాలయ్య నగర్ ల నుండి సుమారు 3000 మంది వరకు డ్యూటీలకు వెళ్తారని తెలిపారు.కైసర్ నగర్ కు ఆనుకుని హెచ్ ఏ ఎల్ వెంచర్ ఉందని ఇందులో ఎలిప్ ఇండస్ట్రీకి వెళ్లే రహదారి లో గతంలో ఒక కిడ్నాప్ జరిగిందని అందుచేత పోలీస్ అధికారులు ఈ రహదారిని మూసివేశారన్నారు. ఈ మార్గం ద్వార డ్యూటీలకు వెళ్లే చుట్టుపక్కల కాలనీ వారందరూ ఈ సమస్యను నా దృష్టికి తీసుకురావడంతో నేడు పరిశీలించానని వెంటనే పోలీసు అధికారులతో కూడా మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, సిపి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇలా చేయడం వలన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్న బస్తి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్లలో వనపర్తి పట్టణాభివృద్ధికి రూ.897 కోట్లు మంజూరు

**- వనపర్తి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే**

**- రూ.60 లక్షలతో వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :**
కేవలం రెండు సంవత్సరాల్లోనే వనపర్తి పట్టణ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ రూ. 807 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రెండు కోట్ల 50 లక్షలు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించి పట్టణంలో అధునాతన వీధి దీపాల ఏర్పాటుకు రూ.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం వీధిదీపాలు ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణాన్ని రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.కోటి 23 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ.20 లక్షలను వీధి దీపాల ఏర్పాటుకు కేటాయించి నేడు వీధిదీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ యూనూస్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావుపేట రహదారుల వెంట చెట్లకు క్రమ సంఖ్య



**ఖానాపురం జనవరి11 (నినాదం) :**
ఖానాపురం మండలం ధర్మరావుపేటలో రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్ల అక్రమ నరికివేతను నివారించడానికి రంగులు, క్రమసంఖ్య వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ మాద్రాజు వెంకన్న ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ధర్మరావుపేట గ్రామ సరిహద్దులోని ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్లు అక్రమ నరికివేతకు గురికాకుండా , చెట్లకు ఆకర్షణీయమైన రంగులు వేసి క్రమ సంఖ్యలు వేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు ఆహ్లాదాన్ని కలిగించేలా , గ్రామానికి పచ్చదనాన్ని పంచుతున్నాయన్నారు. అట్టి వృక్ష సంపదను కాపాడుకుంటేనే భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూములలోని చెట్లను కాపాడటానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు, గ్రామ ప్రజలు జంగిలి భిక్షపతి, కత్తాల వెంకటేశ్వర్ రావు, జంగిలి వెంకన్న, కెల్లపు సత్యం, చిడిమిండ్ల మోహన్ రావు, లౌంక అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**డోర్నకల్/మరిపెడ జనవరి 11(నినాదం):**
పోయిన సెల్ ఫోన్ ను వెతికి పట్టుకుని పోలీసులు ఆదివారం బాధితునికి అప్పగించారు.మరిపెడ సెకండ్ ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మున్సిపాలిటీలోని అంగడి బజార్ లో మరిపెడ మున్సిపాలిటీకి చెందిన సహదేవుడా నాగేష్ కూరగాయలు కొనుగోలు చేస్తూ ఫోన్ మర్చిపోయి ఇంటికి రావడం జరి గింది. ఫోన్ మర్చిపోయినా అని తెలుసుకున్న బాధితుడు,మార్కెట్ కెళ్ళి తిరిగి చూడగా ఫోన్ కనిపించలేదు.వెంటనే బాధితుడు మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదు దారుడి నుండి పోలీసులు ఐఎంఈఐ నెంబర్ తీసుకుని సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను ట్రాక్ చేసి పట్టుకున్నారు. అనంతరం బాధితుడికి అప్పగించారు.కానిస్టేబుల్ నాగేశ్వరరావు ను ఎస్సై అభినందించారు. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

## క్రీడలు ఐక్యతను స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి11(నినాదం):**
క్రీడలు ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఆజాద్ హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిపిఎల్ 16 క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, సాయినాథ్, మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ కర్రే స్వామి, మార్కెట్ మాజీ చైర్మన్ శ్యామల, సాయి రెడ్డి, శేఖర్ గౌడ్, వేణు, మన్యం, చిన్న ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య, మజీద్, విశ్వరూపం, సహదేవుడు మధు, రవీందర్, యాదవ్ మూర్తి, సాయి, నిఖిల్ గౌడ్, వసంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా పనిచేద్దాం

## గ్రామాన్ని ప్రగతి పథంలో నిలబెడదాం

**ఒకే ఒక సంవత్సరంలో మున్ననూర్ గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం - ఉదయపు నడకలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం)**
గ్రామాల్లో ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా పనిచేస్తే గ్రామం త్వరితగతిన సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల గ్రామాల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులకు ఓటు వేసిన, వేయని గ్రామస్తులందరూ మనవారేనని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన చెప్పారు.పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామంలో నిర్వహించిన ఉదయపు నడకలో ఆయన అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని వీధుల గుండా పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడారు.పలు సమస్యలను అక్కడే అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం చేయాలంటూ సూచించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ పాఠశాలను బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఇందుకుగాను గ్రామంలో పాఠశాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున కోటి రూపాయలను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీకి పక్క భవన నిర్మాణం, పల్లె ధావకాన ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం,మురికి కాలువల నిర్మాణం, విద్యుత్ సమస్యల పరిష్కారం, గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామం నుంచి



ఏదుట్ల, కాశీంనగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణం, గ్రామంలోని శివాలయంలో కళ్యాణ మండపం ఏర్పాటు, గ్రామానికి రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటు, ఇందిరా కాలనీలో ప్లాట్ల సమస్య పరిష్కారం, గ్రామంలోని కుల సంఘాలన్నింటికీ సామూహిక భవనాల ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో నెలకొనే సమస్యలన్నీ తనకు తెలుసునని, గ్రామ సర్పంచ్ పదవి దగ్గర నుంచి ఎంపీటీసీ, ఎంపీపీ, ప్రస్తుతం ఎమ్మెల్యేగా పనిచేస్తున్నానని ఆయన చెప్పారు.తన సొంత గ్రామం మంగంపల్లిలో పూర్తి అభివృద్ధి సాధించామని, తన సొంత గ్రామం లాగానే మున్ననూరు గ్రామాన్ని సైతం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా తను కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.గత పాలకుల విషయం మనకు అవసరం లేదని, గతం గురించి మాట్లాడుకోవడం అనవసరమని, ముందు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరం ముందుకెళ్లాలని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు. ప్రస్తుతం గెలిపించిన సర్పంచులు, వార్డు సభ్యులందరూ గ్రామానికి పెద్ద జీతగాడులా పనిచేసి గ్రామాన్ని సర్వోతోముఖాభివృద్ధి సాధించేలా చూడాలని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మున్ననూర్ గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మమత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, గోపాల్ పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సత్యం, గ్రామ అధ్యక్షుడు ధీర మల్లు, యూత్ అధ్యక్షులు శశికుమార్, గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలి

**మిర్యాలగూడ జనవరి 11 నినాదం:**
సర్పంచులుగా గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి యాదవ సంఘాలకు మంచి పేరు తేవాలి. ఆదివారం స్థానిక యాదవ సంఘం భవనంలో మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ సర్పంచులుగా గెలుపొందిన యాదవ సర్పంచుల కు ఉపసర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బట్టు రమాదేవి వెంకట్ యాదవ్, సర్నాల వెంకన్న యాదవులు మాట్లాడుతూ కాలమానినీ యాదవుల ఐక్యత కోసం పనిచేస్తుందని ఇంతమంది యాదవులను ఒకే దగ్గర సేకరించి కాలమానినీ రూపొందించడం అభినందనీయమని అన్నారు. గెలుపొందిన సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ కీలకపాత్ర పోషించాలని,అలా పోషించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అఖిలభారత యాదవ సంఘం జంగా లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానినీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన



కార్యదర్శి పిన్ని పోయిన శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు జడ రాములు, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్య యాదవ్, డిబిఆర్ యాదవ్ , కట్టెబోయిన లక్ష్మణ్ యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, చిర మల్లయ్య కలికినబోయిన కోటయ్య, గంగుల బిక్షం, బచ్చనబోయిన మహేష్, బొమ్మనబోయిన శ్రీనివాస్, చెవుల రాము, వెంకట్ రాములు,చిమట శ్రీను, పుట్టపాక శ్రీనివాస్, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు చిలుకల అబ్బులు, గుడిపాటి రవి, పొన్నబోయిన మధు, పగిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్ లు బహుకరించిన నాగేంద్రబాబు

**కోదాడ,జనవరి11(నినాదం):**
క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తానని ఖానాపురం 5వ వార్డు మెంబర్ శీలం శ్రావణి నాగేంద్రబాబు అన్నారు . అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామంలో ఆదివారం గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామంలోని నాలుగు టీమ్లకు 16 వేల రూపాయల ఖర్చుతో టీ షర్ట్ కిట్లను అందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో రాష్ట్రస్థాయిలో కబడ్డీ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు క్రీడాకారులు ఉన్నారని ప్రభుత్వం వారిని గుర్తించాలని వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




గ్రామ సర్పంచ్ బోల్లికొండ జయరాజ్, మాజీ సర్పంచ్ ఐ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు క్రీడాకారులు ఉన్నారు

## శివన్న గూడెం రిజర్వాయర్ పనులను అడ్డగింత

- కన్నతల్లి లాంటి ఊరుని వదులుకున్నాం
- కనికరం చూపని ప్రజా ప్రభుత్వం
- ఆందోళన చేస్తున్న భూ నిర్వాసితులు



**రమునుగోడు, జనవరి 11 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం. మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం లో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న, రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డి గూడెం ముప్పు గ్రామస్తులు ఆదివారం రెండో రోజు అడ్డుకున్నారు. నివాసాలు భూములు వదిలి ఏడాది కాలం గడుస్తున్న ప్రభుత్వం తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ఊరిని వదులుకున్నామని కనీసం మాపై కనికరం కూడా చూపడం లేదని ఆరోపిస్తూ పనులను నిలిపివేయించారు. తమకు నష్టపరిహారం అందించే వరకు



ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, సంవత్సరం క్రితం నర్సిరెడ్డి గూడెం భూనిర్వాసితులకు అధికారులు మభ్యపెట్టి గ్రామాన్ని ఖాళీ చేయించారని, నేటికీ ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్ అండ్ ఆర్ తో పాటు ప్లాట్లు ఇవ్వలేదని పూర్తిస్థాయిలో అందించిన తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, ప్రాజెక్టు పనులు జరగకుండా యంత్రాలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం రావలసిన బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. చేయని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పనులను ఎక్కడికి అక్కడే ఆపివేస్తామని హెచ్చరించారు.


## గ్రామ దేవతల వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 (నినాదం) :**
వనపర్తి పట్టణంలోని నాగవరంలో ఉన్న కోట మైసమ్మ భూలక్ష్మి మాత ఆలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డే ఓబన్న పోరాట పటిమ ఆదర్శం

**ప్రొఫెసర్ కోదండరాం**



**నర్సంపేట జనవరి 11(నినాదం):**
వడ్డే ఓబన్న పోరాట పటిమ ఆదర్శమని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోవడ్డెర ఓబన్న 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం నర్సంపేట –పాఖాల రోడ్డులో గల ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని తెలిపారు. కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో ఓబన్న జన్మించారని, శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలవారికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసి చైర్మన్ ఓర్సు తిరుపతి వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదు

**బీసీ సంఘ కాటారం డివిజన్ అధ్యక్షుడు తిరుపతి**



**మహదేవపూర్ జనవరి 11,(నినాదం):**
బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ బీసీ సంఘం అధ్యక్షుడు సముద్రాల తిరుపతి హెచ్చరించారు. ఆదివారం మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను చిల్లర గాళ్లు అనడం ఎంతవరకు సమంజసం అని ఇది కేవలం ప్రాంతీయ సమస్య కాదని ఇది రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ఆర్థిక మానవ హక్కుల సమస్య అని అన్నారు. కొంతమంది బీసీ నాయకులు బీసీలు అవమానపడేలా మాట్లాడడం సూచనీయమని ఇది బీసీల ఆత్మగౌరవం పై దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మంత్రి శ్రీధర్ బాబు చొరవ తీసుకొని నిజమైన బీసీలకు న్యాయం చేయాలని ఆయన సూచించారు. మరో బీసీ నాయకుడు నాగుల సంతోష్ , వెన్నంపల్లి మహేష్ లు మాట్లాడుతూ 2018లో కొంతమంది అధికారుల తప్పిదం వల్ల రెడ్ కులస్తులకు గాండ్ల కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి బీసీ కమిషన్ ఇప్పటికే 2010లోనే సర్టిఫికెట్ రద్దు చేయాలని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రెడ్డి గాండ్ల కులస్తుల వ్యవహారం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సత్య నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 20 25 లో రేగొండ మండలానికి చెందిన తోటపల్లి సావిత్రి గాండ్ల కుల ధ్రువీకరణ తీసుకొని కాటారం మండలం గుండ్రాత్ పల్లి లో ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది నిజం కాదా, రేగొండ తహసిల్దార్ వీరిని రెడ్డి గాండ్ల కులస్తులని దొంగతనంగా గాండ్ల సర్టిఫికెట్ తీసుకున్నారని ప్రెస్ మీట్లో చెప్పడం నిజం కాదా, రేగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. కొంతమంది రెడ్డి గాండ్ల నాయకులు కొత్తగా సర్టిఫికెట్లు తీసుకోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బొల్లం కిషన్, వెంకన్న తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**మిర్యాలగూడ జనవరి 11 (నినాదం):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ఆదివారం ఐద్వా, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హౌజిం గ్ బోర్డులోని 15వ వార్డులో ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులతోపాటు పాల్గొన్నవారికి కన్సోలేషన్ బహుమతులు అందచేసి ఆయన మాట్లాడారు. మహిళల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందని, ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేవిధంగా ప్రభు త్వం నిధులు కేటాయించాలన్నారు. మహిళల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఐద్వా, డీవైఎఫ్ఎ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, ఐద్వా నాయకులు పాదూరి గోవర్ధన, అరుణ, ఊర్మిళ, కౌసల్య, కరీమున్నీసాబేగం, పూలమ్మ,వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

***- ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం***

***- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి***



**మునుగోడు, జనవరి 11 (నినాదం):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు అంతటి స్వామి గౌడ్ కు 60,000 ల చెక్కు ను. సర్పంచ్ ఉప్పల విజయ లక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

